29 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 62 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ లో చేరుతున్నారు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు జూలై 28:
ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ లో చేరుతున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, సోమవారం ఆదిలాబాద్ లో

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం





## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

హైదరాబాద్,జులై28( వెలుతురు):
తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం

# గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

- వెటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
- నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసత్వంపై ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలిసి సచివాయంలో తుమ్మల సమీక్ష

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

## ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలు

## అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి



హైదరాబాద్,జులై28( వెలుతురు):
జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ

## ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



హైదరాబాద్,జులై28( వెలుతురు):
ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్ఆర్ యూహెచ్ఎస్ కౌన్సెలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్‌లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది.

## తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి

- కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను ప్రారంభించండి
- కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్
- ప్రజల అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకులన్నీ అధిగమించామన్న గడ్కరీ
- కమిటీ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ
- త్వరలోనే సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడి



న్యూఢిల్లీ వెలుతురు జూలై 28:
తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) నిధులను విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. సోమవారం రోజున

## నేతన్నల ఖిల్లాకు జాతీయస్థాయి విద్యాసంస్థ ఏర్పాటు

- జులై 29న ప్రారంభం కానున్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ
- ఆన్ లైన్ ద్వారా కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్పటి ఎంపీ, ప్రస్తుత బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ విశేష కృషితో ఏర్పాటు
- స్థలం, నిధులు మంజూరు, ఉపాధ్యాయులు సిబ్బంది కేటాయింపు



రాజన్న సిరిసిల్ల, వెలుతురు జూలై 28:
సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయి విద్యా ప్రమాణాలు పొందేలా అన్ని పోటీ పరీక్షల్లో రాణించే విద్యాసంస్థ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటయి పుష్కరకాలంగా విజయవంతంగా కొనసాగుతుంది. సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సిరిసిల్లలో అప్పటి కరీంనగర్ ఎంపీ,



## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి
- నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు

హైదరాబాద్,జులై28( వెలుతురు):
తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా

## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు
- గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి



హైదరాబాద్,జులై28( వెలుతురు):
గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



హైదరాబాద్,జులై28( వెలుతురు):
మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయటపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

- అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు



- ట్రంప్ జోక్యంపై పరోక్షంగా లోక్‌సభకు జైశంకర్ వివరణ

న్యూఢిల్లీ,జులై28( వెలుతురు):
భారత్-పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి




- సింగపూర్‌తో మాది మూడు దశాబ్దాల అనుబంధం
- ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో రాష్ట్రం
- నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు
- ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,జులై28( వెలుతురు):
ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు-మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**శ్రీనగర్,జూలై28( వెలుతురు):**

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకులైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

## ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

## ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ లో చేరుతున్నారు

ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జైనథ్ మండలం ఆనంద్పూర్, సాత్నాల మండలం సాంగ్వి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రానికి సైతం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బిజెపిలో పనిచేయడం అంటే దేశ రక్షణ చేయడం అని పేర్కొన్నారు. యువత బిజెపిలో చేరడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఏ.సుభాష్. రమేష్ అశోక్ రెడ్డి. విశాల్. రాకేష్ రెడ్డి. రోహిదాస్.సురేష్. లచ్చన. శ్రీనివాస్ . తదితరులు పాల్గొన్నారు

## నేతన్నల ఖిల్లాకు జాతీయస్థాయి విద్యాసంస్థ ఏర్పాటు

ప్రస్తుత రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 2013 సంవత్సరంలో కేంద్రీయ విద్యాలయం కొరకు కృషి చేయగా 2015లో కేవీ మంజూరు అయింది. సిరిసిల్లలోని నేత కార్మికులు ఇతర పరిస్థితుల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, విశేష కృషితో కీ వీ వచ్చేలా చేశారు దీంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం సిరిసిల్లలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. అలాగే ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతిలో 50 సీట్లను కేటాయించింది. దీనికి సంబంధించిన ఉపాధ్యాయులు, సిబ్బంది అవసరమైన ఫర్నిచర్ ను అందించింది. అప్పటి నుంచి కేంద్రీయ విద్యాలయం విజయవంతంగా కొనసాగుతుంది కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి తంగళ్ళపల్లి లో స్థలం కేటాయించింది. అప్పుడు మంజూరు ఇప్పుడు పూర్తి సిరిసిల్లకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం తంగళ్ళపల్లి పరిధిలో సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని 2025 ఏప్రిల్ నుండి అందుబాటులోకి వచ్చింది. అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రత్యేక చొరవ విశేష కృషితోనే సిరిసిల్లకు కె.వి మంజూర అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేసుకున్నారు. దాదాపు ఒక బ్యాచ్ విద్యార్థులు బయటికి రానున్నారు. జూలై 29న ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యా శాఖ మంత్రి చేతులమీదుగా ప్రారంభం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం సిరిసిల్లను ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూలై 29న ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రివర్యులు డాక్టర్ సుకంతా మజుందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, కేంద్ర విద్యాశాఖ సహాయం మంత్రివర్యులు (స్వతంత్ర ఇంచార్జి ) జయంత్ చౌదరి లు హాజరుకానున్నారు.

## తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి

న్యూఢిల్లీలో నితిన్ గడ్కరీని కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట-ఖాజీపూర్ రోడ్డులో భాగంగా మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి%-%పోతూర్ రోడ్డు విస్తరణ పనులు వీటిలో ఉన్నాయి. దీంతోపాటు చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు (కిమీ 5/0 నుండి 8/450 వరకు) వంతెనల నిర్మాణ పనుల ప్రతిపాదనలు ఉన్నాయి. అట్లాగే కిస్టంపల్లి వరకు రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు, శంకరపట్నం మండలంలోని అర్కాండ్ల (గ్రామం) నుండి కన్నాపూర్ (గ్రామం) వరకు వరద కాలువపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రతిపాదనలు సైతం వీటిలో ఉన్నాయి. దీంతోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులు విడుదలపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. గత ఎన్నికలకు ముందే కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా ప్రతిపాదనలకు ఆమోదం పొందడంతోపాటు టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చి నెలలు దాటుతున్నా నేటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభం కాని విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పిలిపించిన గడ్కరీ అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం ఆయా అడ్డంకులన్నీ అధిగమించి నివేదికను కమిటీకి పంపించామని తెలిపారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు. స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో , టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటు-లోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు- పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, -ట్రైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప సభాపతి రామచంద్రు నాయక్, ఎంపీలు గొడం నగేశ్, బలరాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, అదనపు సంచాలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22- జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు- చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టు-పట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తు విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి



దూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించబోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు.స్వాతంత్య్రం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు. 1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్‌లో అవినీతి అనేది ఉండదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సింగపూర్ టౌన్‌షిప్ ఏర్పాటు- చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అదే బాటలో ఏపీ కూడా పయనించాల్సి ఉంది. పెట్టు-బడులకు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

**హైదరాబాద్, జులై28( వెలుతురు):**

ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ-ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ -టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.



## టి హబ్ లో మై గోల్డ్ వర్క్ యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూలై 28:**




మై గోల్డ్ వర్క్ యాప్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తరువాత వ్యవస్థ మారిపోతుంది ఆభరణాల అలంకరణ మన ప్రాంతంలో ఎక్కువ ఏదైనా శుభకార్యాల్లో నగల ఆభరణాల అలంకరణ ఒక ట్రెడిషన్ గా ఉంటుంది ఆభరణాలు తయారు చేసే వృత్తి దారులు టెక్నాలజీ ను ఉపయోగించుకోవడం అభినందనీయం.. మై గోల్డ్ వర్క్ యాప్ తీసుకొచ్చిన నిర్వాహకులకు అభినందనలు శుభాకాంక్షలు పరిశోధన ,తెలుసుకోవాలనే కుతూహలం ఉండాలి..ఏదైనా కనిపెట్టాలని ఆలోచన ఉండాలి మారుతున్న కాలానికి అనుగుణంగా స్త్రీలకు ఆభరణాల మీద ఎంత ప్రేమ ఉందో తెలిసి ఆభరణాలు తయారి సమయం వృధా కాకుండా ఒక టెక్నాలజీ ద్వారా దీనిని ప్రమోట్ చేస్తున్నందుకు అభినందనలు ఆభరణాలు ఈజీ మార్కెటింగ్ చేయడానికి బాగుంటుంది..త్వరలోనే వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం ఈ యాప్ ను మనమంతా ఉపయోగించుకోవాలి కార్యక్రమంలో పాల్గొన్న షాట్ చైర్మన్ శివసేన రెడ్డి, టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ ,ఇతర ముఖ్య నేతలు

## ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

**- మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది**


**- అభినందించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్**



**హైదరాబాద్,జులై28( వెలుతురు):**
దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

## ఫార్మా భూములపై హామీ

**- ఎమ్మెల్యేల మల్‌రెడ్డి ఇంటిముందు రైతుల ధర్నా**



**హైదరాబాద్,జులై28( వెలుతురు):**
ఎన్నికల్లో ఫార్మా భూములపై ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటిని రైతులు ముట్టడించారు. దిల్‌షుక్‌నగర్‌లోని తిరుమలహిల్స్‌లోని ఎమ్మెల్యే ఇంటి ముందు యాచారం మండలానికి చెందిన 300 మంది బాధిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ- ఆధ్వర్యంలో ప్లే కార్డులు పట్టు-కుని రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి,ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా పెద్ద నినాదాలు చేస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేవరకు ఇక్కడినుంచి వెళ్లేదిలేదని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ-ని రద్దుచేస్తామని, ఫార్మా బాధిత రైతులకు భూములను తిరిగి ఇస్తామని ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నానేటికి సమస్యలను పరిష్కరించలేదని రైతులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్మాసిటీ-పై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఫార్మాకు ఇవ్వని 2500 ఎకరాల భూమిని తిరిగి రైతుల పేరును ఆన్‌లైన్‌లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి ఈ భూములను వెంటనే తొలగించాలన్నారు. రైతులకు రైతు భరోసా,రైతు బీమా,పంట రుణం,రుణమాఫీలతో పాటు- తమ భూములను అమ్ముకునేం దుకుగాను రిజిస్ట్రేషన్‌ల పక్రియకు అనుమతించాలని రైతులు డిమాండ్ చేశారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కె.సరస్వతి, నాయకులు గణేష్,సామ నిరంజన్, నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి,సందీప్‌రెడ్డి తదితరులతో పాటు- మండలంలోని ఫార్మా బాధిత రైతులు భారీ ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్,జులై28( వెలుతురు):**



బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు- సమాచారం. షార్ట్ సర్క్యూట్ తోనే ఈ ప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. ప్లాస్టిక్ పరిశ్రమకావడంతో త్వరగా మంటలు అంటుకున్నాయి.

# ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీ రావాలి

**ఆగస్ట్ 5,6,7 తేదీల్లో ముఖ్యమంత్రి, లోకసభ ప్రతిపక్షనాయకులు, రాజ్యసభప్రతిపక్ష నాయకులురాష్ట్రపతి అపాయింట్మెంట్ అడుగుతున్నాం**

**దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఎంపీలు కాంగ్రెస్‌కూటమి ఎంపీలు, రాజ్యసభసభ్యులు, తెలంగాణలోనిఅన్నిపార్టీల నేతలుఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఢిల్లీ వెళ్తున్నాం**

**తెలంగాణలోని ప్రతిబీసీ బిడ్డఢిల్లీరావాలి బీసీ, మేధావులు కులసంఘాలు అన్నిపార్టీల నాయకులు ఢిల్లీ వచ్చి బీసీల 42 శాతం రిజర్వేషన్లు తెచ్చుకుందాం**




**హైదరాబాద్ వెలుతురు జూలై 28:**
సెక్రటేరియట్ లో మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి గార్లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా ఉపాధి, అవకాశాలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు రాష్ట్రపతి గారి దగ్గర పెండింగ్ లో ఉన్నాయి ఆగస్ట్ 5,6,7 తేదీల్లో ముఖ్యమంత్రి, లోకసభ ప్రతిపక్ష నాయకులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు గౌరవ రాష్ట్రపతి అపాయింట్మెంట్ అడుగుతున్నాం ఆగస్టు 5,6,7 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కాంగ్రెస్ కూటమి ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, తెలంగాణలోని అన్ని పార్టీల నేతలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఢిల్లీ వెళ్తున్నాం తెలంగాణలోని ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీ రావాలి బీసీ, మేధావులు కుల సంఘాలు అన్ని పార్టీల నాయకులు ఢిల్లీ వచ్చి బీసీల 42 శాతం రిజర్వేషన్లు తెచ్చుకుందాం గతంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి 4 2024 లో తీసుకున్న నిర్ణయం ప్రకారం కుటుంబాల వారిగా సర్వే జరిపి అందుకు సంబంధించిన నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలన చేసి కేబినెట్ లో ఇచ్చి ఫిబ్రవరి 4, 2025 రోజు సంవత్సరం కాలంలో దానిని ఆమోదించుకున్న విషయం తెలంగాణ ప్రజలకు తెలుసు మార్చి 17 బిల్లు 3,4 తెలంగాణ శాసన సభ ద్వారా అన్ని రాజకీయ పార్టీల సహకారంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక బిల్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం, విద్య ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రెండు బిల్లులు శాసన సభ ఆమోదించి 22 మార్చ్ గవర్నర్ గారికి పంపడం జరిగింది గవర్నర్ న్యాయ సలహాలు తీసుకుని 30 మార్చ్ రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం జరిగింది రెండు బిల్లులు బిల్లు నంబర్ 3,4 రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయి రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయాలపై సుప్రీంకోర్టు, చెన్నై హైకోర్టు తీర్పులు జరుగుతున్న పరిణామాల్లో బీసీ లకు గతంలో 34 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఉండే పరిస్థితి నుండి మాజీ ముఖ్యమంత్రి ఫ్యూడలిస్ట్ పార్టీ అధినేత బీసీ కాళ్ల మోకుతాడు వేసి 2018 చట్టం ప్రకారం 50 శాతం లోపల రిజర్వేషన్లు అని తెచ్చి దానిని తగ్గించారు ఈనెల 7 తారీకు ఆర్డినెన్స్ చేశాం.. 14 తారీకు గవర్నర్ గారికి ఆర్డినెన్స్ పంపించడం జరిగింది గవర్నర్ దగ్గర నుండి ఆర్డినెన్స్ 2018 పంచాయతీ రాజ్ చట్టం లో ఉన్నటువంటి 50 కాప్ ఎత్తివేస్తూ మేము ఇప్పటికే 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం దానిని మీరు ఆమోదించి రాష్ట్రపతి కి పంపారు దానిని తీశేయమని విజ్ఞప్తి చేశాం గవర్నర్ దగ్గర నుండి సానుకూలంగా వస్తుందని ఎదురు చూస్తున్నాం హైకోర్టు ఎన్నికల నిర్వహించాలని తేదీలను ప్రకటిస్తుంది కేంద్రం నుండి రావలసిన బిల్లులు గ్రామపంచాయతీ నిధులు పంచాయతీ యాక్ట్ ప్రకారం రావడం లేదు మా ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండాలని మా నాయకత్వం ఢిల్లీ లో ఇచ్చిన మాట ప్రకారం దాని అమలు పరుస్తూ పోవాలని ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు కానీ కేబినెట్ లో కూడా ముక్తకంఠంతో ఈ అభిప్రాయం పై స్పష్టంగా ఉన్నాం కేంద్రం జోక్యం చేసుకొని రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లులు ఆమోదింప చేయాలి బీజేపీ నాయకత్వానికి కార్యకర్తలతో సహా పార్టీలో ఉన్న బీసీ నాయకులు అరవింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య, లక్ష్మణ్ ఐదుగురు బీసీ ఎంపీలు ఉన్నారు .. వారిని అడుగుతున్నాం రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదింప చేయాలి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు బీజేపీ బీసీ నాయకత్వం దాని ఖండించి బలహీన వర్గాలకు మద్దతు తెలుపాలని రిక్వెస్ట్ చేశాం గతంలో కేశవరావు, నేను వాకిటి శ్రీహరి, మహేష్ గౌడ్, బలహీన వర్గాల శాసనసభ్యులు ఎంపీలు అందరం కలిసి చేతులెత్తి దండం పెట్టాం తెలంగాణ ఉద్యమం లాగ స్ఫూర్తి దాయకంగా బలహీన వర్గాలకు అవకాశం వస్తుంది 90 శాతం కి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరపాలని కోరుకుంటున్నాం శాసనసభలో నిజాయితీగా బిల్లులకు మద్దతు తెలిపారు ఇప్పుడు ఈ బిల్లుకు మోకాలు అడ్డుతున్నారు కడుపులో కత్తులు పెట్టుకొని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు అయినా ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### కేబినెట్ లో కూడా నిర్ణయించాం

ఆగస్టు 5,6,7 మూడు రోజుల పాటు ముఖ్యమంత్రి, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతి గారి అపాయింట్మెంట్ అడుగుతున్నారు దేశంలో ఉన్న కాంగ్రెస్ మిత్రపక్షాలతో పాటు 100 మంది పైగా ఎంపీలు , రాజ్యసభ సభ్యులతో సహా తెలంగాణ లో ఉన్న ప్రతి శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎంపీలు, మంత్రులు ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీ వెళుతున్నాం తెలంగాణ లో ఉన్న బీసీ మేధావులు,నాయకులు , కుల సంఘాలు ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏ విధంగా పోరాడేమో ఈ కీలక మైన దశలో మనం అలా పోరాడాలి గ్రామీణ ప్రాంతాల్లో మనకు వచ్చే 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకునే బాధ్యత క్షేత్రస్థాయిలో ఉన్న అన్ని కుల సంఘాలది , బీసీ సంఘాలది , బీసీ మేధావులది మా ముఖ్యమంత్రితో సహా మేము చిత్తశుద్ధితో ఉన్నాం ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు, క్యాబినెట్ మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కట్టుబడి ఉన్నాం ఆగస్టు 5,6,7 తేదీల్లో ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీ రావాలి ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటున్నారు బీసీ మేధావులు బీసీ కుల సంఘాలు అందరూ ఢిల్లీకి వచ్చి పాల్గొనాలి 50 శాతం రిజర్వేషన్ల పై మాట్లాడే రామచంద్రరావు న్యాయవాది ఇందిరా సహాని కేసులో స్పష్టంగా ఉంది.. ఎప్పుడైతే ఎంపైరికల్ డాటా ఉంటుందో రాష్ట్రాలు స్వయంగా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం 150 ఇళ్లకు ఒక గ్రూపుగా చేసుకుని అన్ని రకాల చర్యలు తీసుకొని లీగల్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొంతమంది మేము సమాచారం ఇవ్వలేదు అని చెబితే బీసీ మేధావుల సలహాల మేరకు మరోసారి ఆప్షన్ అవకాశం కల్పించాం మండల కార్యాలయాల్లో ,ప్రజా కేంద్రాల్లో నమోదు చేసుకున్నారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు పారదర్శకంగా అమలు చేస్తున్నాం 1 శాతం కూడా మా చిత్తశుద్ధిని శంకించకుండా చేసాం.. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ఏకగ్రీవంగా ఈ అంశాలు చర్చించింది రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లుల పఱ సమయ దాటిపోతుంది కోర్టు ఎన్నికలు జరపాలని చెబుతుంది ఇబ్బందులు పడుతున్న దృశ్య రాష్ట్రపతి గారిని ప్రజాప్రతినిధులు అందరం కలిసి వేడుకుంటున్నాం ఈ బిల్లును ఆమోదించింది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తర్వాత 50% కాబ్ వెళ్లిపోయింది ఇప్పుడు రాష్ట్రంలో 29% బీసీ ,15% ఎస్సి ,10% ఎస్టి తో 64% నడుస్తుంది కాబ్ ఒక్కసారి ఓపెన్ అయిన తరువాత ఇబ్బందులేంటి ఈడబ్ల్యూఎస్ ఆర్గ్యుమెంట్ లో కూడా ఉంది ఆగస్టు 5,6,7 తేదీల్లో అన్ని పార్టీల నేతలు ఢిల్లీకి రావాలి ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. ఆర్ కృష్ణయ్య అంటే గౌరవం మౌనంగా ఉండొద్దు 5,6,7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి నాయకత్వం వహించండి మీ పార్టీ వాళ్ళని ఒప్పించి ఐదుగురు ఎంపీలను తీసుకొని రండి మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు ఎంపైరికల్ డేటా తో ఉన్న అంశాన్ని దేశానికి రోల్ మోడల్ గా ఉన్న దానిని దేశం మొత్తం చూపెట్టాం సాంకేతికంగా సలహాలు సూచనలు ఉంటే మీ దగ్గరికి రావడానికి సిద్ధంగా ఉన్నాం మాకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని ఆశ తప్ప మాకు ఏమీ లేదు కాంగ్రెస్ కూటమి లోక్సభ , రాజ్యసభ నాయకులు తెలంగాణ లోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు 5 ,6 ,7 తేదీల్లో ఢిల్లీలో పాల్గొంటాం ఇన్ని దశలు దాటి రాష్ట్రపతి దగ్గర ఆమోదం కోసం వచ్చింది రాష్ట్రపతి నిర్ణయం కొరకు సుప్రీంకోర్టు దగ్గర నిర్ణయాలు ఉన్నాయి మాకు సహకరించాలని విజ్ఞప్తి

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

**- కార్యకర్తలతో కలిస సమావేశాలు**

**- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు**

**హైదరాబాద్,జులై28( వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర




చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

## పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనలు


**న్యూఢిల్లీ,జులై28( వెలుతురు):**
బీహార్ ఓటర్ల జాబితా సవరణ పై వరుసగా సోమవారం కూడా నిరసనలు కొనసాగాయి. అసాధారణ రీతిలో పార్లమెంట్ భవన ఆవరణలో పలు ప్రతిపక్ష పార్టీలు సవరణకు వ్యతిరేకంగా నిరసనలకు దిగాయి.ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్, ఎస్‌పి నాయకులు అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సర్ కటౌట్లను చింపివేశారు. సర్‌పేరిట వెలిసిన చెత్త బుట్టల్లో ముక్కలు పడేశారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిషతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకుందని, ఎన్నికల సంఘం పావు అయిందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గే ,టిఎంసి ఎంపిలు డెరెక్ ఓ బ్రెయిన్ , డిఎంకె ఎంపి కనిమొళి ఇతరులు ఈ పక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ నినాదాలకు దిగారు. వారికి ప్రతిపక్ష ఎంపీలంతా వంత పలికారు. దీనితో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సర్‌తో ప్రజాస్వామ్య హననం అంటూ భారీ స్థాయిలో కటౌట్లను పట్టు-కుని ప్రతిపక్షాలు పార్లమెంట్




ఆవరణలో ప్రదర్శనకు దిగాయి. దీనితో భద్రతా సిబ్బంది అప్రమత్తం కావల్సి వచ్చింది. స్టాప్ సర్ అంటూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగడం ఇది ఐదోరోజు అయింది. పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపీలు గుమికూడారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆర్జెడీ, వామపక్షాల ఎంపిలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనితో ఇండియా కూటమి సంఘటిత వైఖరి స్పష్టం అయింది. ఈ నిరసనలలో ఆప్ ఎంపిలు కన్పించలేదు. అణగారిన వర్గాల ఓటు- హక్కును హరించివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీనిని అడ్డుకుని తీరుతామని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంట్ ఉభయసభల్లోనే కాకుండా వెలుపల కూడా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఉధృతం చేయడంతో సర్ వ్యవహారం ఇక ఎటు- నుంచి ఎటు- దారితీస్తుందనేది వెల్లడికాని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిల ఉమ్మడి మనువాద భావాల దాడికి అనుమతించేది లేదని విపక్షాలు స్పష్టం చేశాయి. సర్ ఓట్ల చోరీకి రూపొందించిన ప్రమాదకర దొడ్డిదారి. ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని రాహుల్ గాంధీ ఎంపిల ప్రదర్శన దశలో తెలిపారు. ప్రతిపక్షం అంతా సంఘటితంగా వ్యవహరించాలి. ఈ కుట్రను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ పక్రియను నిలిపివేసే వరకూ ప్రతిపక్షాల నిరసనలు ఆగబోవని ఆయనఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు.


# సంపాదకీయం..

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం



వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# జన నేత జైపాల్ రెడ్డి చిరస్మరణీయులు




*తెలంగాణ తల్లి కన్న ముద్దు బిడ్డ. గల్లీ నుంచి ఢిల్లీదాకా ఎదిగిన సోషలిస్టు రాజకీయ శిఖరం. అధ్యయనం, అపారమైన అవగాహన, అనర్గళమైన వాగ్ధాటి ఆయన సొంతం. ఇప్పుడు, నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో మీకు అర్థమైందని అనుకుంటున్న. ఆ మహానేత రాసిన ఒక పుస్తకం గురించి ముందు మనం చర్చిద్దాం.*

**"టెన్ ఐడియాలజీస్:**

ది గ్రేట్ అసిమెట్రీ బిట్వీన్ అగ్రేరియనిజం అండ్ ఇండస్ట్రియలిజం పది భావజాలాల పేరుతో వచ్చిన పుస్తకం చాలా విశిష్టమైనది. ఈ పుస్తకంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన పది భావజాలాల గురించి ఆయన రాసుకొచ్చారు. ఆసక్తికర విషయమేటంటే ఈ పుస్తకంలో ఆయన వ్యవసాయాన్ని కూడా ఒక భావజాలంగా గుర్తించారు. ఈ అంశం నన్ను చాలా ఆలోచింపజేసింది. సాధారణంగా ప్రపంచాన్ని ప్రభావితం చేసిన రాజకీయ సిద్ధాంతాలను భావజాలం అంటాం. కానీ, ఆయన వ్యవసాయాన్ని కూడా ఒక భావజాలంగా వ్యాఖ్యానించడం నాలో కొత్త ఆసక్తిని రేకెత్తించింది. నేను ఈ అంశం భావజాలంగా చదవడం తొలిసారి. ఈ విషయం నేను ఎంతోమందితో చర్చిస్తే వారంతా కూడా ఇదే ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సమాజ స్థితిని, గతిని మార్చిన ప్రతిదీ ఒక రాజకీయ సిద్ధాంతం అవుతుందని ఆయన వాదన. ఆయన వాదనలో కూడా బలం ఉందని అనిపించింది. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే మొదటి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన సామ్రాజ్యవాదం (ఇంపిరీయలిజం), రెండో ప్రపంచాన్ని ఇంపాక్టు చేసిన ఫాసిజం(జాత్యాంహకారం)ను ఆయన అసలు ఒక భావజాలంగా గుర్తించ లేదు. ఈ రెండు అంశాలు కూడా నన్ను బాగా కదిలించాయి. ఈ విషయాన్ని వేరే కొన్ని వేదికల ద్వారా నేను తెలుసుకుంటే... భావజాలం అంటే వ్యవస్థను ప్రొగ్రేసివ్ విధానంలో తీసుకెళ్లేదని, సమాజాన్ని నెగిటివ్ పంథాలో తీసుకెళ్ళేది భావజాలం కాదని ఆయన మనోగతమని తెలిసింది. ప్రపంచ, దేశ, రాష్ట్ర రాజకీయాల మీద ఇంతటి లోతైన విశ్లేషణ ఉన్న నాయకుడు మన ప్రాంతంలో పుట్టి పెరిగి రాజకీయంగా ఎదగడం గొప్ప విషయం. చాలా అరుదు కూడా. పార్లమెంట్‌లో ఆయన ప్రసంగాలు వింటే ఆయన ఏ అంశంపైనైనా ఊరికే మాట్లాడటానికే పరిమితం కాలేదు. చర్చలకొచ్చిన ప్రతి అంశంలోని తాత్విక మూలాధారాలను అర్థం చేసుకుని డీప్ అనాలిసిస్ తో మాట్లాడటం జైపాల్ రెడ్డి స్వభావం. పార్లమెంటు ఆయన గొంతును చెవులు బిగ్గరగా చేసుకొన్ని విన్నదని అనిపించేలా ప్రసంగాలు చేశారు. ఆయన లౌకిక స్ఫూర్తికి అంతిమ నిదర్శనం. వ్యక్తి కంటే ప్రజాస్వామ్య వ్యవస్థకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ఆ మహనీయుడి లక్షణం.

తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా జైపాల్ రెడ్డి పాత్ర అనిర్వచనీయం, విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి అడుగడుగునా ప్రజల కోసమే పోరాడారు. ప్రజా సంక్షేమం కోసమే కడదాకా బతికారు. జైపాల్ రెడ్డి మంచి రాజకీయ విశ్లేషణలు చేయగలిగి, సామాన్య ప్రజలకు సేవ చేసిన నాయకుడు. ముక్కుసూటితనం కల్గిన నేత. ఎమర్జెన్సీ ప్రకటనపై ఇందిరాగాంధీతో సైతం విబేధించారు. ఐదు సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా, నాలుగు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రజా సమస్యలపై ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడని నేత జైపాల్ రెడ్డి. తన తెలివి తేటలు, రాజకీయ అవగాహనతో జాతీయ రాజకీయ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఆయన ఎంపీగా ఉన్న సమయంలో ప్రజా ప్రాధాన్యత కలిగిన సమస్యలపై పోరాటం చేశారు. 1960వ దశకం నుంచి కొన్ని దశాబ్దాలుగా పార్లమెంటేరియన్‌గా ఉన్న జైపాల్ రెడ్డి కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకొని, తన స్థాయిని భారత పార్లమెంటరీ రాజకీయాల్లో పదిల పరుచుకున్నారు. అంతటి నాయకుడు తెలుగు నేల మీద సమీప భవిష్యత్‌లో ఎవరైనా వస్తారా అన్నది ప్రస్తుతం మిలియర్ డాలర్ల ప్రశ్న.



సాగర్ వనపర్తి,

# ఇంద్రియ నిగ్రహం - బాహ్య లోకంలో అంతర్లీన విజయ మార్గం



పూర్ణిమ పసుమర్తి

### ప్రారంభిక సందేశం:

ఇంద్రియాలను జయించినవాడే నిజమైన వీరుడు. శత్రువులను ఓడించడం కంటే పెద్ద విజయం – స్వీయ కోరికలను, ఇంద్రియ చంచలతను అధిగమించడం. మనిషి జీవితం లో అనేక పరీక్షలు వస్తాయి. కానీ వాటిలో అసలు పరీక్ష – మనలోని ఆసక్తులను క్రమపథంలో పెట్టగలగడమే. అదే ఇంద్రియ నిగ్రహం.

ఇంద్రియాలు అంటే ఏమిటి?

మనిషికి ఉన్న ఐదు జ్ఞానేంద్రియాలు –

1. చర్మం (స్పర్శ),
2. కన్ను (దర్శన),
3. చెవి (శ్రవణ),
4. ముక్కు (ఘ్రాణ),
5. నాలుక (రుచి) –

ఇవి ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తాయి. ఇవే మన చిత్తాన్ని బయటకు పరుగులు తీయడానికి కారణమౌతాయి. అలాగే మనస్సు, బుద్ధి, హృదయమూ ఈ ఇంద్రియాల వెంట పరుగెడతాయి. ఈ పంచేంద్రియాలను అదుపులో ఉంచలేకపోతే, అవే మనల్ని బంధిస్తూ, అజ్ఞానంలో కూర్చేస్తాయి.

### భగవద్గీత దృష్టిలో ఇంద్రియ నిగ్రహం:

**శ్రీకృష్ణుడు భగవద్గీతలో (అధ్యాయం 2.60-61) ఇలా అంటాడు:**

"యతతో హి అపి కౌంతేయ పురుషస్య విపశ్చితః
ఇంద్రియాణి ప్రమాథీనీ హరంతి ప్రసభం మనః"

**అర్థం:** కౌంతేయ! బుద్ధిమంతుడు అయినా, ప్రయత్నం చేస్తున్నవాడు అయినా, చంచలమైన ఇంద్రియాలు అతని మనస్సును బలవంతంగా లాక్కుంటాయి.

"తానీ సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా"
(2.61)

**అర్థం:** ఎవరి ఇంద్రియాలు ఆయన కట్టడి చేయగలడో, వారి జ్ఞానం స్థిరంగా ఉంటుందనీ, వారు స్థితప్రజ్ఞులని చెప్పవచ్చు.

### ఇంద్రియ నిగ్రహం అవసరం ఎందుకు?

1. ఇంద్రియాలు మనస్సు చంచలతకి మూలం
2. ఇవే మోహం, కామం, క్రోధానికి ద్వారం
3. బాహ్యానందం పట్ల అనుసరణ – శాశ్వత అసంతృప్తికి దారి
4. ఇంద్రియ బంధితునికి ధ్యానం అసాధ్యమవుతుంది
5. ఆత్మజ్ఞానం సాధించాలంటే, మనస్సు లోనికి తిరగాలి – అది ఇంద్రియ నియంత్రణతోనే సాధ్యమవుతుంది

### ఇంద్రియ నిగ్రహ పద్ధతులు:

1. ప్రత్యాహారము (అష్టాంగయోగంలోని ఐదవ దశ)
ఇంద్రియాలను బాహ్య వస్తువులనుండి వెనక్కి లాక్కోవడం.
2. ధ్యానం
ఒకే ధ్యేయంపై మనస్సును నిలిపి, దృష్టిని లోపలకి మలచడం.
3. జపం మరియు మంత్రధ్వని
శబ్దాన్ని నియంత్రించడంలో మంత్రజపం అనేది శ్రేష్ఠ మార్గం. గురువుల ఉదేశం పొందిన మంత్రాల ద్వారా మనస్సు వెనక్కి మళుతుంది.
4. సత్సంగం
సద్గురువుల సహవాసం, ఉపదేశాలు అనుసరించటం వలన మనస్సుకు మార్గదర్శనం లభిస్తుంది.
5. వ్రతాలు, ఉపవాసం
భౌతిక కోరికలను తగ్గించడంలో ఉపవాసం, నియమాలు చాలా సహాయపడతాయి.

### ఇంద్రియ నిగ్రహం వల్ల కలిగే లాభాలు:

1. ఏకాగ్రత పెరుగుతుంది
2. శ్రద్ధ, దైర్యం అభివృద్ధి చెందుతాయి
3. వికారాలపై నియంత్రణ పెరుగుతుంది
4. ధ్యానంలో స్థిరత్వం సాధ్యమవుతుంది
5. బాహ్య స్పందనలకి బానిస కాకుండా జీవించడం సాధ్యమవుతుంది
6. శాంతి, ఆనందం, పరమార్థజ్ఞానం అగమ్యమవుతుంది

### ఉపనిషత్తుల దృష్టిలో:

**కఠోపనిషత్ లో అంటారు:**

**"పరాంచి ఖాని వ్యవృత స్వయంభూః తస్మాత్ పశ్యతి నాంతరాత్మన్"**

మనిషి ఇంద్రియాలు బాహ్య ప్రపంచం వైపే పరుగెడతాయని, అందుకే అతను తనలోని ఆత్మను చూడలేకపోతున్నాడని ఆచార్యులు చెప్పిన సత్యం ఇది.

ఇది నిరూపించేంత పెద్ద ఉదాహరణే అర్జునుని ధర్మసంకటంలో శ్రీకృష్ణుడు చెప్పిన గీతా ఉపదేశం.

### ఆచరణలోకి తీసుకురావడం ఎలా?

**రోజుకు 10 నిమిషాల తపస్సు - శబ్దాలను తగ్గించండి**

"నాకు కావాలి" అనే కోరికను, "ఇది అవసరమా?" అనే ప్రశ్నతో ఎదుర్కొనండి

కనులు, చెవులు, నాలుక – ఇవి పొందిన అనుభవాలను స్తబ్ధం చేయడమే ధ్యానం మొదటి మెట్టు

"ఆహార నియమం" అనేది నాలుక నియంత్రణకు మొదటి దారి

"మౌనం" అనేది వాక్కు నియంత్రణకు బలమైన సాధనం

### ముగింపు:

ఇంద్రియాలను జయించేవారే మహాయోగులు, ఋషులు, దేవతలుగా స్థిరపడతారు.పరమాత్మ తో అనుసంధానం లేని సుఖం మనిషిని భ్రమలోకి నెట్టేసినా, నియంత్రిత జీవితం అతడిని విముక్తి వైపు నడిపిస్తుంది.

మన ఇంద్రియాలను జయించడమే మన మీద మనకున్న నిజమైన విజయం.

**కృష్ణం వందే జగద్గురుమ్**

## బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా బీసీనీ ప్రకటించాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 28:** బీసీల్లో ఐక్యత,చైతన్యం వచ్చేసరికి అన్ని రాజకీయ పార్టీలు మేమే బీసీలకు పేటెంట్ లాగా మాట్లాడుతున్నాయని నిజంగా బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి,ప్రేమ ఉంటే త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఈ రాజకీయ పార్టీలు బిసిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆయా పార్టీలను డిమాండ్ చేశారు.ఈ యొక్క రాజకీయ పార్టీల పరిస్థితి కిందంగా గిచ్చి పైనంగా నవ్వమన్నట్టుగా ఉందని అన్నారు.ఆయా రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి బీసీ నాయకులు మీపార్టీలో ఉన్న అందరినీ ఒప్పించి బీసీలకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు అన్ని రాజకీయ పార్టీలు కూడా కేవలం బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా,ఫ్లెక్సీలు కట్టడానికే ఉపయోగించు కుంటున్నాయ న్నారు. టికెట్ల కేటాయింపుల్లో మాత్రం మొండిచేయి చూపిస్తున్నారని అన్నారు. బూర శ్రీనివాస్, రంగు సురేష్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఈజిఎస్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ కమిషనర్ నీ కోరిన రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 28:**
కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన MGNREGS నిధులని మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా నెలరోజుల నుంచి ఆపినారు. ఇది తగదు. ఇట్టి EGS బిల్స్ నీ రెండు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీల కీ జమ చేసేలా చూడాలని రాష్ట్ర ఉపాధిహామీ జాయింట్ కమిషనర్ ఎం. శేషు కుమార్ ని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ , గ్రామీణ అభివృద్ధి కార్యాలయం లో కలిసి సర్పంచుల తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సహకార్యదర్శి రాజేందర్ , శ్రీనివాస్ గౌడ్ , వెంకటేష్ లు పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వం MGNREGS మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం Material component FUND నిధుల కింద గత నెల రోజుల కింద 1200 కోట్లు విడుదల చేసినది. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేయకపోవడం చాలా అన్యాయం. ఈరోజు రాష్ట్ర మంత్రివర్గం క్యాబినెట్ మీటింగ్ లో మా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లింపు గురించి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 21 నెలలు అవుతున్నది. సర్పంచులు పదవి కాలం అయిపోయి 19 నెలలు అవుతున్న మా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా వివక్ష చూపడం సరైనది కాదని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ముందు మా పెండింగ్ బిల్లులు చెల్లించి , మా సర్పంచ్ల ఆత్మహత్యలు నివారించే బాధ్యత మీ ప్రభుత్వం పైనే ఉన్నది అని గుర్తు చేసారు. కావున తక్షణమే తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.



సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని బగ్గీ ఖానాలో నూతనంగా కట్టిస్తున్న కమ్యూనిటీ హాల్ ని మరింత సులభం చేయడానికి అందులో ఒకటి వంటగది మరియు వాష్ రూమ్ ఉండేలా చూడాలని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సోమవారం రోజున దానిని శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రవీణ్, పవన్, మరియు బస్తీ నాయకులు పూర్ణచందర్, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.
**హైదరాబాద్ వెలుతురు జూలై 28:**

## పార్మ సిటి ని రద్దు చేసి మాభూములు మాకు తిరిగి ఇవ్వాలి

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇంటిని ముట్టడించిన యాచారం మండలం రైతులు**



**యాచారం వెలుతురు జులై 28:** యాచారం మండలంలోని నానక్ నగర్ కుర్మిద్ద తాడిపర్తి మేడీపల్లి గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఫార్మాసిటీని రద్దు చేసి రైతుల భూములు తిరిగి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్మాసిటిలో భూములు కోల్పోతున్న రైతులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇంటిని ముట్టడించిన రైతులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బయటకు వచ్చి రైతులతో మాట్లాడివారి సమస్యలు తెలుసుకున్నాడు ఆర్డీఓ కలెక్టర్ గారితో మాట్లాడి మీసమస్యలకు పరిష్కారం చూపుతాం అని చెప్పట్టంతో రైతులు కాస్తా శాంతించారు త్వరలో మారైతుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు ఈకార్యక్రమంలో రైతుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ కు బదిలీతో కూడిన ప్రమోషన్ ఇవ్వాలి

### టిఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రాజగంగా రెడ్డి



**బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ వెలుతురు జూలై 28:**

పాఠశాల విద్య, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు బదిలీతో కూడిన పదోన్నతులు కల్పించాలని తెలంగాణ స్టేట్ గజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్(టిఎస్ జిహెచ్ఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రాజగంగా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.గిరిధర్ గౌడ్ తో కలసి ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యలో 2005 నుండి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పై స్థాయి పోస్టులకు పదోన్నతులు ఇవ్వడం లేదని తెలిపారు. దీనివల్ల అర్హతలు కలిగి ఉండి కూడా పైస్థాయి పదోన్నతులు పొందలేక గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-2 స్థాయిలోనే ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ పొందుతున్నారని తెలిపారు. 2018 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం పాఠశాల విద్యలో ఎంప్లాయిస్ సర్వీస్ రూల్స్, సబార్డినేట్ సర్వీసు రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న పోస్టులలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు అర్హత గల అన్ని పోస్టులలో పదోన్నతి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పోస్టులు, డైట్ లలో ఖాళీగా ఉన్న సీనియర్ లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ప్రక్రియ ద్వారా భర్తీ చేయుటకు తగు చర్య తీసుకోవాలని అన్నారు. పాఠశాల విద్యలో పర్యవేక్షణను పటిష్టం చేసేందుకు నూతనంగా ఉప విద్యాధికారి పోస్టులు మూడు లేదా నాలుగు మండలాలకు ఒక విద్య డివిజన్ గా ఏర్పరిచి మంజూరు చేయాలన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణతో పాటు ఉన్నత పాఠశాల పర్యవేక్షణ పటిష్టం చేయుటలో భాగంగా మండల విద్యాధికారి పోస్ట్ స్థాయిని గజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-2 స్థాయి కంటే పై స్థాయిలో ఉంచాలన్నారు. తద్వారా పర్యవేక్షణ బలోపేతం అవ్వడమే కాకుండా గజిటెడ్ హెడ్ మాస్టర్, గ్రేడ్-2 స్థాయిలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. 2018 అధ్యక్ష ఉత్తర్వుల ప్రకారం గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులను నిర్వహించి మల్టీ జోన్ పోస్టులుగా ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం మల్టీ జోన్ 1, 2 లలో సుమారు 750 గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల విద్యను బలోపేతం, అభివృద్ధికి ఈ ఖాళీలను భర్తీ చేయడం ఎంతో ముఖ్యం అన్నారు. ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ముందు గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ ల ప్రస్తుత స్టేషన్ సర్వీస్‌ను ఒక సంవత్సరం పరిగణించి గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ బదిలీలను నిర్వహించాలన్నారు. వారి సంబంధిత స్థానిక జిల్లాల్లో పనిచేసే అవకాశాన్ని కల్పించే సీనియర్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఛత్రు నాయక్, వెనకన్న, ప్రసూన, శైలజ, సంధ్య రాణి, ఇందు ప్రియ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి

**మంచాల వెలుతురు జులై 28:**

మంచాల మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామన్న ఆరు గ్యారెంటీలనుతక్షణమే అమలు చేయాలి వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ 4000రూపాయలు ఇస్తామని చెప్పినవాగ్దానం చేసిన ప్రభుత్వం 18నెలలు గడిచిన ఇప్పటి వరకు అమలు చేయలేదు వితంతు పింఛన్లుమరియు వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైనప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరుచేయాలి రెవిన్యూ సదస్సులలో పెట్టుకున్న దరఖాస్తుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి రైతులకు ఇస్తానన్న రైతు బంధు కంటిచూపు చర్యగా అమలు చేయడం జరిగింది దీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చేసినటువంటి వాగ్దానాన్ని తక్షణమే అమలుచేయాలి నిరుద్యోగ భృతి ఇవ్వాలి,



గతప్రభుత్వం10సంవత్సరాలు ప్రజలను మోసం చేసిందివృద్ధాప్య పింఛన్లు వితంతు పింఛన్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం చెందింది కావున ఈ ప్రభుత్వమైనా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కబెడుతుంది కావున తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం కౌలు రైతులకు ఇస్తానన్న కవులు సాయం అరకులగాచేయడం జరిగిందిదీన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలిలావని పట్లభూములకు పట్టాలుగా మార్చిలావని పట్టాలు ఉన్న రైతులకు పట్టా పాస్ బుక్ లు తక్షణమే అందించాలి ప్రభుత్వభూములుగా చెప్పుతున్నటువంటి పోడు భూములను తక్షణమే సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలుగా మార్చి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి కొత్తగా ఇస్తున్న రేషన్ కార్డులతోపాటు పాతరేషన్ కార్డుల స్థానంలో పక్కా రేషన్,కార్డు మంజూరు చేయాలి లేని పక్షంలో రాబోయే తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ప్రజల పక్షాన ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రనాయకులు వంగల కృష్ణ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి మంచాల మండలం ప్రధానకార్యదర్శి పగడాల ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గోల్కొండ పరిధిలో చిరుత

**- సిసి కెమరాకు చిక్కిన దృశ్యాలు**

**హైదరాబాద్,జులై28( వెలుతురు):**

నగర శివార్లలోని గండిపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు గతవారం రోజులుగా చుక్కలు చూపిస్తున్న చిరుత గోల్కొండ ఆర్మీ పరిధిలోని ఇబ్రహీంబాగ్‌లో ప్రత్యక్షమయ్యింది. లంగర్‌హౌజ్-నార్సింగి ప్రధాన రహదారిలో ఆర్మీ సెంటర్ సమీపంలో ఆదివారం రాత్రి చిరుతపులి రోడ్డు దాటుతుండగా గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా, సిసి కెమెరాలను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలప్రజలను అప్రమత్తం చేశారు. గతవారం రోజులక్రితం మంచిరేవులలో ఓ కొండపై చిరుతపులి కూర్చోగా,సమీపంలోని ఓ విల్లా వాసులు గమనించి ఫోటోలు తీసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గ్రేహౌండ్స్ సమీపంలో 4 బోన్‌లు, సిసి కెమెరాలను ఏర్పాటు-చేశారు. వారంరోజులుగా పరిసర ప్రాంతాల్లో వెదికినా చిరుతపులి ఆచూకి లభించలేదు. అయితే, ఆదివారం రాత్రి ఇబ్రహీంబాగ్ సమీపంలో ప్రధాన రోడ్డు




దాటుతుండగా ప్రయాణికుల కంటబడింది. దీంతో స్థానికప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంచిరేవుల, బైరాగిగూడ, నార్సింగి,ఇబ్రహీంబాగ్ పరిసర ప్రాంతాల్లోనే చిరుతపులి సంచరిస్తున్నట్లు-గా అటవీశాఖ అధికారులు వలవేసి పట్టు-కునేందుకు మరిన్ని బోన్‌లు ఏర్పాటు-చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు,అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుతపులి సంచారం మంచిరేవుల,నార్సింగి వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మంచిరేవుల సమీపంలో ఉన్న పార్కుసైతం తాళం వేశారు. ఔటర్ సర్వీసు రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



సోమవారం రోజున శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయమ్ యంజల్ గుడిలో శ్రావణమాసం మొదటి రోజు సోమవారం సందర్భంగా శ్రీ ఓంకారేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి అలంకరణ చేసి నైవేద్యం ఎక్కించడమైనది, శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం తూర్కయంజాల్
**తూర్కయంజాల్ వెలుతురు జూలై 28:**

## ఈగిల్ టీమ్ దాడులు

**- 5కోట్ల విలువైన గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్,జులై28( వెలుతురు):**
ఈగల్ టీమ్ దాడుల్లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి, డ్రగ్స్ రవాణాకు పాల్పడుతున్న వారి పట్ల ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ భారీగా గంజాయిని పట్టుకుంది. ఏకంగా రూ. 5 కోట్లు- విలువైన 935 కిలోల గంజాయిని సీజ్ చేసింది. బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీమ్ దీనిని పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టు-కుంది. 35 సంచుల్లోని 455 గంజాయి ప్యాకెట్లు- సీజ్ చేశారు. తెలంగాణ 2025లో అతి పెద్ద గంజాయి పట్టివేత ఇదే. గంజాయి ముఠాను గుట్టు-రట్టు- చేసింది ఈగల్ టీమ్. ఖమ్మం-రాచకొండ నార్కోటిక్ పోలీసుల జాయింట్ ఆపరేషన్. టాటా ఐచ్చర్ వాహనంలో ఫలమండీ ట్రే క్రింద దాచిన గంజాయి.. గంజా రవాణాకు ఎస్కార్ట్ చేసిన టయోటా ఇన్నోవా..మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది.. ముఠా సారధి పవార్ కుమార్ బాడు అరెస్ట్ అయ్యాడు.. సమాధాన్ భిస్, వినాయక్ పవార్ అరెస్ట్.. మొత్తం 455 ప్యాకెట్ల గంజా, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ ఫైనాన్సింగ్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఛేదించిన ఈగల్ టీ-మ్.. పరారిలోనే సప్లేయర్స్ సచిన్ గంగారాం చౌచౌహాన్, విక్కీ సేథ్ లు.



## ప్రేమవ్యవహారంలో విషాదం

**- అక్కను చంపిన తమ్ముడు**

**రంగారెడ్డి,జులై28( వెలుతురు):**
పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటు-ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది.ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్ మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టిఎంజెఎ డివిజన్ అధ్యక్షులుగా యాకాంతం

**నెల్లికుదురు,జులై 28, వెలుతురు:**



తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులుగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వీడియో జర్నలిస్టు(మానుకోట టైమ్స్ డిజిటల్ న్యూస్ ఛానల్)లో పని చేస్తున్న చదల యాకాంతం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో యాకాంతం ను డివిజన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా యాకాంతం మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్,బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నెల్లికుదురు ఉపతహసిల్దార్ గా శ్రీనాథ్

**నెల్లికుదురు,జులై 28,వెలుతురు:**



మానుకోట జిల్లా నెల్లికుదురు ఉపసల్దారుగా శ్రీనాథ్ సోమవారం విధుల్లో చేరారు. ఇక్కడ డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన టీ.తరంగిణి ఇనుగుర్తి మండలానికి ఎఫ్ ఎ సి తహసిల్దార్ గా ప్రభుత్వం బదిలీ చేయడంతో ఆమె స్థానంలో శ్రీనాథ్ జాయినయ్యారు. గతంలో శ్రీనాథ్ ఇక్కడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేయడంతో మండలంలో సుపరిచితులు.

# స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 28**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామాలలో వీధిలైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు వర్షాలు పడిన తర్వాత సీజనల్ వ్యాధులు రాకుండా కనీసం బ్లీచింగ్ పౌడర్ వీధులలో పిచికారి చేయడం లేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు గ్రామ పంచాయతీకి రావడం వలన గ్రామాలలో అభివృద్ధి జరుగుతుంది. కావున గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని, బిజెపి జిల్లా కౌన్సిల్ పల్లపు దుర్గయ్య డిమాండ్ చేశారు.ం

# ఇనుగుర్తి తహసిల్దారుగా తరంగిణి

**ఇనుగుర్తి, జులై 28, వెలుతురు:**



మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల ఎఫ్ఎసి తహసిలాద్రుగా టి.తరంగిణి సోమవారం విధుల్లో చేరారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన కుసుమ రవీందర్ ను ప్రభుత్వం బదిలీ చేసింది. పక్కనే ఉన్న నెల్లికుదురు మండలంలో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వర్తించిన టి. తరంగిణి ని ప్రభుత్వం ఎఫ్ఎసి తహసిల్దారుగా ఇనుగుర్తుకి ప్రభుత్వం బదిలీ చేసింది. దీంతో ఆమె జాయినయ్యారు.

# 13న"సింహ గర్జన" విజయవంతం చేయాలి..

-ఎమ్మార్పీఎస్.



**నెల్లికుదురు, జులై 28,వెలుతురు:**

హైదరాబాదులో ఆగస్టు 13 న జరిగే వికలాంగుల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కంతిపూడి అరుణ్ కుమార్ వికలాంగులకు,ఎమ్మార్పీఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. నెల్లికుదురులో వారం విహెచ్పీఎస్ మండలాధ్యక్షులు హెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అతిరథ మహారధులు హాజరయ్యే సింహ గర్జనకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఎమ్మార్పీఎస్ గద్దెలను ఇంకా నిర్మించని గ్రామాలలో వెంటనే నిర్మాణం చేయాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూ ల్ల వెంకన్న,బిర్రు యుగేందర్,ముసిపట్ల జ్యోతి,పిడుగు హైమ, నాగలక్ష్మి,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవో యాస్మిన్ పంటలు సందర్శన..

## వర్షాల నేపథ్యం లో రైతులకు సూచనలు

**నెల్లికుదురు,జులై 28,వెలుతురు:**

మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్ సోమవారం మునిగల వీడు, నెల్లికుదురు లలో ఏ ఈ ఓ లు వి.ప్రవీణ్,ఎ.ప్రతిభలతో కలిసి పత్తి,వరి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా ఏవో రైతులకు పలు సూచనలు చేస్తూ..నీటి ముంపుకు గురైన నారు మళ్లు,వరి పొలాల నుండి మురుగు నీటిని తీసివేయాలన్నారు.ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం నేరుగా వరి వెదజల్లే పద్ధతిలో లేదా డ్రం సీడర్ ద్వారా విత్తె పద్ధతిలో వరిని వేసుకోవాలని, దీని ద్వారా 10 నుంచి 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందని చెప్పారు. కేవలం 12 కిలో విత్తనం ఎకరానికి సరిపోతుందన్నారు. పత్తి పంటపై మాట్లాడుతూ.. ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడ తెగులు సోకితే మొక్కల మొద్దల్ల దగ్గర 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో



రెండుసార్లు మొక్కల మొదాళ్ళ చుట్టూ పోయాలి.పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె 1 కిలో ఎకరానికి లేదా 500 ఎం.ఎల్ నానో యూరియా ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే ఫలితం ఉంటుందన్నారు.

# అదుపు తప్పి పాత బావిలో పడ్డ ఆటో

## అక్కడికక్కడే ఒకరు మృతి,ఇద్దరికి గాయాలు

**- రాత్రివేళ వేగంగా సహాయ చర్యలు చేపట్టిన ఎస్సై.**

**నెల్లికుదురు, జులై 28, వెలుతురు:**

కేవలం ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సి ఉండగా అదుపుతప్పి ఆటో పాత నీళ్లు లేని బావి లో పడిపోయి వృద్ధుడు చనిపోయి,ఇద్దరికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.ఎన్నో ఏళ్లుగా పాడుబడి మునిగల వీడు దారి పక్కనే ఉన్న పాత బావి వృద్ధుని ప్రాణం తీసింది.బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తున్న రాత్రి వేళ ఈ విషాదం జరిగింది.ఘటనకు చెందిన సమాచారం తెలిసిన వెంటనే ఎస్ఐ చిర్ర రమేష్ బాబు హుటాహుటిన తన సిబ్బందితో కలిసి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.జెసిబి యంత్రం తెప్పించి గ్రామస్తులతో కలిసి బాధితులను బయటకు తీశారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన శ్రీరామ్ మార్కండేయ సొంత ఆటోలో తన తల్లిదండ్రులు శ్రీరామ్ నరసయ్య,భారతమ్మలతో కలిసి వెంకటాపురం లోని తమ బంధువు మృతి చెందగా వెళ్లారు. అంత్యక్రియలు కాగానే తిరిగి వస్తున్న క్రమంలో ఆటో వేగంగా వస్తూ అదుపు తప్పి మునిగలవీడు రోడ్డు పక్కనే ఉన్న పాత బావిలో



పడిపోయింది. దీంతో నరసయ్య (70)అక్కడికక్కడే బావిలోనే మృతి చెందాడు. ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. మార్కండేయకు స్వల్ప గాయాలు కాగా వీరిద్దరిని వరంగల్ ఎంజీఎం కు తరలించారు. మార్కండేయ కోడలు బేతమల్ల సౌజన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# రామన్నపేట- పెద్దకాపర్తి బీటీ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

## కొమ్మాయిగూడెం గ్రామస్తుల నిరసన- రోడ్లు మరియు భవనాలు డిఈ కి వినతి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 28:**

రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు ఉన్న గుంతల మయంగా మారి ప్రమాదాలకు,కారణమవుతున్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలతో రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్ & బి డిఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిఈ సురేందర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధానమైన రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు, జరుగుతున్నవని, ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన చలనం లేకుండా పోతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలియజేశారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను, పరిష్కరించాలనినూతన రోడ్డును కూడా నిర్మించాలని అన్నారు. స్పందించిన డిఈ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహ, గోపగోని సహదేవ, పొట్లచెరువు నాగయ్య, శనగండ వెంకటేశ్వర్లు,ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి,గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క బిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, ఆకిటి సత్తయ్య, కల్లూరి మల్లేశం,ఎర్ర సత్తయ్య,ఎర్ర అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధులపై కళాకారుల ప్రదర్శన..



**ఇనుగుర్తి,జులై 28, వెలుతురు:**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గిద్దె రాంనర్సయ్య,మెరుగు రవీందర్ గౌడ్ కళాబృందం చే మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. వారు స్ఫూర్తి దాయకమైన పాటలు పాడి ప్రజలను చైతన్యవంతమైన ఆలోచనలో పడవేశాయి. కార్యక్రమంలో కళాకారులు కోలిశెట్టి సత్యనారాయణ,దర్శనం యుగేందర్,భక్కి యాదయ్య, డప్పు నరేష్, డప్పు యుగంధర్,పరమేష్, బిక్షపతి కీర్తి,రోజా,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**ఇనుగుర్తి,జులై 28, వెలుతురు:**

అటవీ శాఖ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం లాలు తండా నర్సరీ సమీపంలో వనమహోత్సవంలో భాగంగా ఎఫ్ఆర్ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. చెట్లతోనే జీవుల మనుగడ అన్నారు.నాటిన మొక్కలను రక్షించుకోవడం మన అందరి బాధ్యతని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఎస్ హెచ్ ఎం బొరిగం రాములు, ఉపాధ్యాయులు గంగుల వేణు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో విద్యుత్ శాఖ రైతు పొలంబాట




**ఇనుగుర్తి, జులై 28,వెలుతురు:**

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం రైతు పొలం బాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ శాఖ డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు,మోటార్ లకు,ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఎఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజు, ఎల్ ఐ బోడ శ్రీను, ఎల్ ఎం యశ్వంత్, శ్రీనివాస్, ఏ ఎల్ ఎం వేణు, నవీన్ రైతులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**మునుగోడు, జూలై 28 (వెలుతురు):**



మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీశ్రీశ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయానికి మునుగోడు గ్రామానికి చెందిన కీఃఎ శేఃఎ పాలకూరి ముత్తమ్మ మల్లయ్య ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు మునుగోడు గ్రామపంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్-రమాదేవి దంపతులు ఆలయములో అమ్మవారి విగ్రహం,పోతురాజు విగ్రహలతోపాటు గర్భాలయ రాతి సింహద్వారంకు రూ.1,00,116/- లు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్-రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. పొలగొని సత్యం, పొలగొని సైదులు గౌడ్,నిమ్మల జగాలు,స్వామి, యర్రమాద వెంకన్న,గడ్డం లింగస్వామి,బోయపల్లి స్వామి,దొడ్డి రవి,నవీన్,స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలని మహాధర్నా

## భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 28**

భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా గవ్వల భరత్ కుమార్ భువనగిరి వేల మంది విద్యార్థులతో మహా ధర్నా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య & జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ స్కాలర్షిప్ లు ఫీజు బకాయిలు హాస్టల్ సొంతభవనాలు, ఫీజు రియంబర్స్మెంట్,వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ గౌట్ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా



వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది. ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి. సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి. అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి.100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది. ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి. ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది. గ్రూప్1,2,3, పోస్టుల టీఎస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి. కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ప్రభుత్వం సంక్షేమ



హాస్టలకు సొంత భవనాలులేవు, ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది. రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి. లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో ,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష మనీ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.

**- రోడ్లు రవాణా సంస్థ వారు పట్టించుకోవాలని విజ్ఞప్తి**





**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 28**
మండలం ఉత్తటూరు గ్రామంకి నల్లుదిక్కుల రోడ్లు ఉన్న అన్ని గుంతలమయంతో కంకర రాళ్లు తేలి ఊరికి రావడానికి ప్రయాణికులు గాని ప్రజలు గాని అనేక ఇబ్బందులు పడుతున్నారని పాలకులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదనీ రామన్నపేట నుండి పాత బస్టాండ్ నుండి భార్య అడుగడుగునా గుంతలు గుంతలుగా ఉంది దుబ్బాక, మునిపంపుల, జనంపల్లి నుండి ఉత్త టూర్ కి రోడ్డు సౌకర్యం లేదు.. ఉత్త టూర్ నుండి పిల్లిగూడం మీదుగా కక్కిరేణి వరకు రోడ్డు సౌకర్యం లేదు. ఉత్తటూరు నుండి ఇస్కిల్ల మీదుగా మునిపంపుల బ్యాంకుకు వెళ్లాలన్న చాలా ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారని దీంతోపాటు ఉత్త టూర్ నుండి మాంద్రకు వెళ్లాలన్న గుంతలమయంతో అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న పాలకులు నిమ్మకు నీరు ఎత్తిన వ్యవహరిస్తున్నారని వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి గ్రామంలోకి వీలుగా నలుదిక్కుల నుండి ఇతర గ్రామాల వరకు రోడ్డు సౌకర్యం కల్పించి , విద్యార్థులకు అనుగుణంగా బస్సులు వేయాలని కోరారు. కోమ్మాయిగూడెం నుండి పెద్ద పెద్ద కాపర్తి రోడ్డు అద్వానంగా ఉంది మండలంలోని వివిధ గ్రామాలకు రోడ్లు కూడా అదే విధంగా ఉన్నాయి ఆర్ అండ్ బి వాళ్ళు పట్టించుకోవాల్సిందిగా కోరుచున్నాము.

## తూప్రాన్ లో చేపల వేటకు వెళ్లిన యువకుడు గల్లంతు





**మెదక్ వెలుతురు న్యూస్ జూలై 28 :** మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణం అల్లాపూర్ శివారు చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన టంటం ప్రవీణ్ (25) నెల క్రితం బతుకుదెరువు కోసం పోతరాజుపల్లి వద్ద గీతారెడ్డి కాలనీకి వచ్చాడు. ఇవాళ పనులు లేకపోవడంతో అల్లాపూర్ శివారులోని తిమ్మాయ చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన ప్రవీణ్ జారీ చెరువులో పడి గల్లంతయ్యాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## వారంలో ఇళ్ళ తాళాలు ఇవ్వకుంటే లబ్ధిదారులే ఇళ్లల్లోకి వెళ్ళతారు

**- ఫైల్ వెంటనే పుటప్ చేయాలని హౌసింగ్ అధికారికి ఆదేశించిన అడిషనల్ కలెక్టర్..**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, తాళాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి కలక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఫైల్ ప్రాసెస్ లో ఉందని, ఈ వారంలో తాళాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ ఫైల్ ను వెంటనే పుటప్ చేయాలని హౌసింగ్ పీడీ కి వారు ఆదేశించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 660 ఇండ్లను నిర్మించారని, 2023 సెప్టెంబర్ లో ఇచ్చిన పట్టాలకు ఈరోజు వరకు కూడా ఇంటి తాళాలు ఇవ్వకపోవడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందలాది మంది లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా అధికారులు రేపు మాకు అంటూ తేదీలు ప్రకటిస్తున్నారే తప్ప తాళాలు ఇవ్వడం లేదని, తాళాలు ఇవ్వకుంటే లబ్ధిదారులే ఇళ్లలోకి వెళతారని దానికి ప్రత్యక్ష బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప పేదలయిన లబ్ధిదారులకు కనీసం ఇళ్ల తాళాలు కూడా ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇల్లు ఇంటి తాళాలు ఇవ్వకుంటే, అడిషనల్ కలెక్టర్ హామీ కూడా నెరవేరుకుంటే వారం రోజుల తర్వాత తాళాలు పగలగొట్టి లబ్ధిదారులే ఇళ్లలోకి వెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, లబ్ధిదారులు తిరుపతి, శ్రీనివాస్ శివకుమార్ స్వప్న లావణ్య తదితరులు ఉన్నారు.

## సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 28 :**



నారాయణఖేడ్ డివిజన్‌కు నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన ఐ.ఏ.ఎస్ ఎన్. ఉమాహారతి గారిని వారి కార్యాలయంలో ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, నారాయణఖేడ్ డివిజన్‌లో మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో ఎంఐఎం నాయకులు అబ్దుల్ జబ్బార్, చంద్ పాషా, షేక్ అంజెడ్, ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండండి

**- బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి..**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.....**



**కరీంనగర్ వెలుతురు జూలై 28:**
స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మండలంలోని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ విజయం కొరకు నాయకులు , కార్యకర్తలు తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగాలన్నారు. ఎన్నికల కోసం బూత్ కమిటీని సన్నద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్చార్జులు కదార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కర్ణాకర్ ,గుడిసెల రంజిత్ కుమార్ ,పోర్తి అనిల్ కుమార్, బోనాల నరేష్ ,కదారి శ్రీనివాస్ ,బోయిని మహేందర్, కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక... ప్రజావాణి

**-ప్రజావాణి లో 120 దరఖాస్తులను స్వీకరణ**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**- 120 దరఖాస్తులు స్వీకరణ**





**మెదక్ వెలుతురు న్యూస్ జూలై 28:**
సోమవారం మెదక్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో భూ సమస్యలకు సంబంధించి 50, పెన్షన్లకు సంబంధించి 15, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 18, ఇతర సమస్యలు 37 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ భుజంగరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయి...**

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో బూచినెల్లి మైనారిటీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు సాధారణ అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడలిస్టుకు సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 28 :**
స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్లో ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ టాపర్గా నిలిచి గోల్డ్ మెడల్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్న మలమంచి గురురాజ్ శర్మ సతీమణి శిల్పకు నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ కమిటీ బాధ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు సోమవారం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ మహిళలు మలమంచి శిల్పను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత లక్ష్యాలు సాధించాలని కోరారు. పద్మశాలి సంఘం సభ్యులు చేసిన సన్మానం మమ్మల్ని ఎంతగానో ఆనందపరిచిందని గురురాజ్ శర్మ దంపతులు అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖేడ్ పట్టణంలో సిపిఐ నియోజకవర్గ మహాసభ విజయవంతం

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బరిలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 28 :**
నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం సిపిఐ నియోజకవర్గ మహాసభను పార్టీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బరిలో ఉంటుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణం స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎలాంటి అభివృద్ధి లేకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన కావున నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికలలో మద్యానికి అమ్ముడుపోకుండా నిజమైన నికార్సైనా అయిన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రుబినాబేగం,దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి అశోక్ సిపిఐ నాయకులు పు ప్పల అశోక్ లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ రాము సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల పనులు చేపట్టలేదు

**- రాజ్యసభలో కేంద్రం వెల్లడి**

**న్యూఢిల్లీ,జులై28( వెలుతురు):**
పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ- రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలి

### గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్



**మెదక్ వెలుతురు న్యూస్ జూలై 28:**
పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలని, బుల్లెట్ కంటే శక్తివంతమైనది బ్యాలెట్ కాబట్టి గిరిజనులంతా ఏకతాటి పైకి వచ్చి ఐక్యమత్యం చాటాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్టు, ఇతర సౌకర్యాలు లభిస్తాయి. 2014 కు పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ లో గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో (2) రెండు నుండి (3) మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో (12) పన్నెండు, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో (2) స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో (7) ఏడు నుండి (8) ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 ఏడు మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేరు దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని (10) పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతం లోని (7) జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారు అని అన్నారు. రాజ్యాంగం స్పిరిట్ ప్రకారం ఏజెన్సీ ఏరియాలో మైదాన ప్రాంత గిరిజనేతరులు చట్ట సభల్లో కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గాని పోటీ చేసే అవకాశముండదు, కనుక ఆయా చట్ట సభల స్థానాలు ఆటోమేటిక్ గా గిరిజనులకే దక్కుతాయి కానీ మొత్తం పది (10) శాతం గిరిజన జనాభాలో ఏడు (7) శాతం గిరిజన జనాభా కలిగిన మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు లభించే రిజర్వేషన్లకు అదనంగా వారి జనాభా ప్రకారం మిగతా మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు వారికి లభించవలసిన 7 ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీ మరియు పార్లమెంటు స్థానాల యందు మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు రిజర్వేషన్లు ఇవ్వకుండ ఘోరమైన అన్యాయాన్ని తలపెట్టి మైదాన ప్రాంతాలలోని గిరిజనుల హక్కులను కాలరాసారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70% మైదాన ప్రాంత గిరిజనులు ఉన్నటువంటి ఉమ్మడి జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ మరియు హైదరాబాద్ లో అసెంబ్లీ మరియు పార్లమెంటు యందు మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు మెదక్ జిల్లాలోని గిరిజన తండాల వారు గత కొన్ని సంవత్సరాల నుండి ఫారెస్ట్ భూములను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నటువంటి గిరిజనులకు వెంటనే పోడు భూముల పట్టాలను ఇవ్వాలని,పెండింగ్ లో వున్నా గిరిజనుల డిబిసి సబ్సిడీలను వెంటనే మంజూరు చేయాలని 57 సంవత్సరాలు దాటిన గిరిజన వృద్ధులకు పించన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీను నాయక్, ఉపాధ్యక్షులు సానిక్ష ఫౌండేషన్ నిర్వాహకులు శివనాయక్, జాదవ్ రమేష్,కిషోర్, విజయ్, రాజు లు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ పట్టణంలో రెండు బైకుల కు నిప్పంటిచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 28 :** నారాయణఖేడ్ పట్టణంలో దత్తాత్రేయ కాలనీలో నివసిస్తున్నటువంటి రాథోడ్ సురేష్, మోహన్ చౌహన్,లో ద్విచక్ర వాహనాలను గుర్తుతెలియని వ్యక్తులు నిన్న రాత్రి నిప్పంటించారు. సురేష్ కు చెందిన, CT,100, TS15ET4612. మోహన్ కు చెందిన, హీరో హెూండా ఫ్యాషన్,AP09AT1479, నెంబర్ గల ద్విచక్ర వాహనాలను ఎప్పటిలాగే ప్రతిరోజు, ఇంటి బయట నిలుపుతుండేవారు. అర్ధరాత్రి వాహనాలు తగలబడిన శబ్దాలు వినిపించడంతో ఇరుగుపొరుగు వారు లేచి చూసేసరికి వాహనాలు దగ్ధంమైపోయాయి. పోలీసు సమాచారం ఇవ్వడంతోదీనిపై ఎస్సై విద్యాచరన్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. దీనిపై నిందితులు ఎలాంటి వారైనా చర్య తీసుకుని తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## కిట కిట లాడిన శివాలయాలు



**జహీరాబాద్ వెలుతురు జూలై 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయానికి భక్తులు పోటెత్తారు. మొదటి శ్రావణ సోమవారం కావడంతో భక్తులు శివాలయానికి ఉదయం నుండి క్యూ కట్టారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, బిల్వార్చనం వంటి కార్యక్రమాలు ఆలయ పూజారులు గణేష్ స్వామి, నందు స్వాములు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయానే కైలాసగిరి శివాలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శివాలయం కు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


## అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**మెదక్ వెలుతురు న్యూస్ :**
హాలో బిసి.. ఛలో గోవా అనే నినాదంతో మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్ అధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్స్ ను మెదక్ జిల్లా తూప్రాన్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మీడియాతో మాట్లాడతూ ఆగష్టు 7వ తేదిన జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలని పెద్ద సంఖ్యలో బీసీ వర్గాల నాయకులు క్షేత్ర స్థాయి నుండి తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యా సంస్థల ఇంచార్జి పట్లూరి రవీందర్,బాయకాడి ఆంజనేయులు, రాపోల్ పర్వాతా లు, గౌటి బాలేష్, బీమరి బాలరాజ్,మనోహర్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.


## భారీ వరద శ్రీశైలం డ్యాం మూడో గేటు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న అధికారులు

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 28:**



శ్రీశైలం జలాశయానికి ఎగువన ఉన్న సుంకేసుల, జూరాల ప్రాజెక్టుల నుండి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఆదివారం ఒక్క గేటు ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు సోమవారం ఉదయం 6:30 గంటలకు రెండో గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. తాజాగా ప్రవాహం మరింత పెరగడంతో మరో గేటునూ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి ప్రస్తుతం మూడు గేట్ల ద్వారా 80,784 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు పంపుతున్నామని అధికారులు వెల్లడించారు.

## జైపాల్ రెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేం : ఎమ్మెల్యే



**వెలుతురు, కల్వకుర్తి 28 జూలై:**
కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలను ఎప్ప టికీ మరువలేమని కల్వకుర్తి నియో జకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దం డ మండలంలోని కొట్ర గేట్ సమీ పంలో ఉన్న సూదిని జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...కేంద్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా రాష్ట్రానికి జైపాల్ రెడ్డి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూష న్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూ పతిరెడ్డి, కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, మా జీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మాజీ స ర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

## నేటి ఉచిత లివర్ స్కానింగ్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### సిటీ సెంటర్ ఆసుపత్రి డైరెక్టర్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి...







**జహీరాబాద్ వెలుతురు జూలై 28:**
ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు వారికి ఆరోగ్యంగా ఉంచేందుకు అన్ని రకాల చర్యలతో పాటు వారికి సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో సిటీ సెంటర్ ఆసుపత్రిలో నిష్ణతులైన వైద్యులచే నిరుపేదల కోసం ఉచిత లివర్ స్కానింగ్ క్యాంప్ ను ఏర్పాటు చేస్తున్నామని సిటీ సెంటర్ ఆసుపత్రి డైరెక్టర్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణ పరిధిలోని భారత్ గ్యాస్ పక్కన గల సిటీ సెంటర్ ఆసుపత్రిలో ఉచిత లివర్ స్కానింగ్ క్యాపును ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పెద్దఎత్తున హాజరై నిష్ణాతులైన వైద్య బృందంచే నిర్వహిస్తున్న స్కానింగ్ ఇతర సమయాల్లో 6 వెయ్యిల రూపాయలు ఉంటుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించరేందుకు హైదరాబాద్ మహానగరం నుంచి సంబంధిత విభాగానికి చెందిన వైద్యులను ఆసుపత్రికి రానున్నారని, వారి సారథ్యంలోనే స్కానింగ్ పరీక్షలు కొనసాగి ప్రజలకు విలువైన సహాయ, సూచనలు ఇస్తారని, కావున ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఉచిత మెగా లివర్ స్కానింగ్ పరీక్షల్లో పాల్గొనాలని శుక్లవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం..

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 28**
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం కన్నెపల్లి గ్రామస్తులు కన్నెపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావుని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజి పేట శివారులో భూమి ఉంది, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్ట్ క్రింద కాలువ నిర్మాణం లో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సం.ల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 28:**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్. పదర మండలాల పరిధిలోని గ్రామాలలోని వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మండల రెవెన్యూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వికలాంగుల సాధన కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వికలాంగులకు రాబోయే "స్థానిక సంస్థల్లో చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ తమిళనాడు తదితర రాష్ట్రాల మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించె విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని అన్నారు. అధికారులకు అందజేసిన వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని . ఎంపీడీవో, ఎమ్మార్వో. దృష్టికి తీసుకెళ్లారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు తదితర పథకాలు వికలాంగుల కోట ప్రకారం పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు. వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలమని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే మా నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులలో ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధులు మండలాల కమిటీ . ఎమ్మార్వోలను, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జిల్లా కన్వీనర్. రాజశేఖర్ ఎన్.పి.ఆర్.డి- ఇండియా జిల్లా అధ్యక్షులు శంకర్ పదర మండల కన్వీనర్ కె ఆంజనేయులు.కో కన్వీనర్ పర్వతాలు. మండల ప్రధాన కార్యదర్శి. బి సైదులు. దివ్యంగా నాయకులు విజయ్ కుమార్ శేఖర్ మల్లేష్ ,కోటయ్య పర్వతాలు. తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 28:**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు వారు ఎక్కడైతే ఉప ఎన్నికలు వస్తే అక్కడ రేషన్ కార్డులు పంపించేశారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు తప్పనిసరిగా అందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కార్యక్రమంలో భాగంగానే అచ్చంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చెప్పారు. గతం లో కేసీఆర్ కు అధికారం అప్పగిస్తే బతుకులు బాగుపడతాయి అని



భావించి ప్రజలు రెండుసార్లు గెలిపించింద్రు. ఈ రెండు సార్లు అధికారంలో ఉన్న కేసీఆర్, ఆయన హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నవారు కట్టు కథలతో కాలయాపన చేశారు తప్ప.. అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికలకు ముందు వారికున్న ఆస్తులు..అమాంతం పెంచుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు అని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందని రైతులందరికీ రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు , రైతు భరోసా రైతు బీమా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సివిల్ సప్లై శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డుల లబ్ధిదారులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులాల రోస్టర్ పాయింట్లు సవరించే వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపేయండి

## కీ.శే. నిమ్మల రాములు ఫౌండేషన్ ప్రారంభం

**- నిరుపేదలకు 'నిమ్మల రాములు ఫౌండేషన్' ఎల్లవేళలా అండగా ఉంటుంది :**

**- అధ్యక్షులు నరేందర్ గౌడ్ వెల్లడి**



**వెలుతురు, కల్వకుర్తి 28 జూలై:**

నిరుపేదలకు తోచిన సహాయసహ కారాలు అందించేందుకు తమ ఫౌం డేషన్ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉం టుందని నిమ్మల రాములు ఫౌండే షన్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ అ న్నారు. చలకుర్తి (నాగార్జునసాగర్) మాజీ ఎ మ్మెల్యే కీ.శే. నిమ్మల రా ములు పేరు మీద వారి కుమారు డు, కోడలు నిమ్మల సంధ్య నరేంద ర్ గౌడ్ నూతన ఫౌండేషన్ రిజిస్టర్ చేసి, ప్రారంభించారు. ఫౌండేషన్ అ ధ్యక్షులుగా నిమ్మల నరేందర్ గౌడ్ ఉపాధ్యక్షు లుగా వంగాల బాలరా జు గౌడ్, జనరల్ సెక్రెటరీగా మద న్మోహన్, ట్రెజరర్ నిమ్మల సంధ్య, జా యింట్ సెక్రటరీగా పతంగి రవి గౌడ్, సభ్యులుగా కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నట్లు అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజాసేవలో ఉన్నం త ఆనందం.. మరేక్కడా ఉండదని, పేద ప్రజలకు సేవ చేయాలంటే.. రా జకీయ పదవులే కాకుండా.. మంచి మనస్సు, మానవత్వం ఉండాలని అన్నారు. స్వర్గీయ నిమ్మల రాము లు గారి ఆశయ సాధనకోసం నిరు పేదలకు విద్య, వైద్యం, ఆర్థికంగా తోడ్పాటు తమ ఫౌండేషన్ ద్వారా చేయుట అందిస్తామన ఆయన తెలిపారు.

## ఖాళీగా ఉన్న స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**అమరావతి,జులై28( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీ-సీ 2 జడ్పీటీ-సీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీ-సీ ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇక, జూలై 30 నుండి ఆగస్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపీటీ-సీ, జడ్పీటీ-సీ ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఏపీటీ-సీ, జడ్పీటీ-సీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుపోతుల అనిల్ కుమార్



**వెలుతురు న్యూస్ , అచ్చంపేట జూలై 28:**

రాష్ట్ర మాలమహానాడు పిలుపులో భాగంగా రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు అచ్చంపేట డివిజన్ మాల మహానాడు ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఏ ఓ చంద్ర శేఖర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని రాష్ట్ర మల మహానాడు ప్రధాన కార్యదర్శి వెనుపోతుల అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని గ్రూప్-3 లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూప్ 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా గ్రూప్ 3 కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో అర్థమవుతుందని, మాల - మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్లు సవరించేంత వరకు అన్ని ఉద్యోగనోటిఫికేషన్లు నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన 15% విద్య ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతో పాటు 22 ,41 వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం మాలలను అణచివేసే కుట్ర చేసిందని , ప్రస్తుత రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో సవరణలు చేసి మాల మాల అనుబంధ కులాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని మంత్రివర్గాన్ని కోరుచున్నామని తెలిపారు.ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల్లో ఎస్సీలకు 10 ఉద్యోగాలు కేటాయిస్తే 15 శాతం లో 5 శాతం గా ఉన్న గ్రూప్ 3 కి మూడు ఉద్యోగాలు దక్కవలసి ఉండగా కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కేటాయించడం జరిగిందని అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీలకు 6 ఉద్యోగాలు ప్రకటించగా ఐదు శాతం గా ఉన్న గ్రూప్ 3 కి రెండు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మల్లికార్జున్, రాజేష్, పాండు, అంజి, శ్రీకాంత్, విష్ణు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్గామ్ దాడి ఉగ్రవాది హతం

**- పార్లమెంట్ చర్చలో బిజెపి ఎంపి బైజయంత్**

**న్యూఢిల్లీ,జులై28( వెలుతురు):**

జమ్మూకశ్మీర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న యాంటీ- టెర్రర్ అపరేషన్ లో పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉన్న ఒక టెర్రరిస్టును బలగాలు మట్టుబెట్టినట్టు బీజేపీ ఎంపీ బైజయంత్ జే పాండా లోక్‌సభకు తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌పై సోమవారంనాడు ప్రత్యేక చర్చలో ఆయన పాల్గొంటూ, ఆపరేషన్ సింధూర్‌పై ఒకవైపు సభలో చర్చజరుగుతుండగా మరోవైపు ఆపరేషన్ మహదేవ్ నడుస్తోందని, ఈ ఆపరేషన్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు.

వీరిలో ఒక ఉగ్రవాదికి పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉందని వివరించారు. ఆపరేషన్ సింధూర్ హైలైట్స్‌ను జే పాండా వివరిస్తూ, భారత వాయిసేన పాక్‌లోని 11 వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని, 20 శాతం పాక్ వాయిసేన ఆస్తులను ధ్వంసం చేసిందని చెప్పారు. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టినట్టు- చెప్పారు. ఈ దాడులను పాకిస్థాన్ తిప్పికొట్టడంలో విఫలమైందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ వైఫల్యాన్ని విపక్షాలు గుర్తించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఉగ్ర ఘటనలను జే పాండా గుర్తు చేస్తూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలకు దీటు-గా సమాధానం ఇవ్వలేకపోయాయని అన్నారు.

ఇంతకుముందు తరచూ పాక్ ప్రేరేపిత దాడులు ఇండియాపై, ప్రజలపై జరిగేవని, 2005లో ఢిల్లీ వరుస పేలుళ్లు, 2006లో వారణాసి బాంబింగ్స్ జరిగినప్పుడు కేవలం మాటలతోనే సరిపుచ్చారని అన్నారు. 2008 ముంబై దాడుల తర్వాత మన సాయుధ బలగాలు ప్రతీకార చర్యలకు ఎ÷-లాన్ చేసినప్పటికీ ప్రభుత్వం అనుమతించ లేదని విమర్శించారు. ఆరు నెలల తర్వాత అప్పటి ప్రధానమంత్రి.. పాకిస్థాన్ అధ్యక్షుడిని కలిసి చర్చలు కొనసాగించాలని నిర్ణయించారని గుర్తుచేశారు. ఉగ్రవాదంపై చేష్టలుడిగి చూడటం, బుజ్జగింపు విధానాలకే ప్రభుత్వాలు పరిమితమయ్యాయని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వైఫల్యాలు విపక్షాలకు కనిపించకపోవడం

## ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

**- ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా**




**న్యూఢిల్లీ,జూలై28( వెలుతురు):**

పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

**- అధికారంలో ఉన్నప్పుడే జాగ్రత్తలు అవసరం**

**న్యూఢిల్లీ,జూలై28( వెలుతురు):**



అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్ధిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

# పారిశుధ్య పనులకు పెద్దపీట

**- సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం**

**విజయవాడ,జూలై28( వెలుతురు):**



ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్యాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశు ద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

**- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు**

**- కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన**



**సంగారెడ్డి,జూలై28( వెలుతురు):**
సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు–ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు–ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు–ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు–న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు–కుంటు–న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు–ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు–ంబీకులు అంటు–న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు–ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి–కై–నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

**- సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం**

**- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి**

**- సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు**



**అమరావతి,జూలై28( వెలుతురు):**
గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ –టె–క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు– పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వివిపిలు శ్రీవారి దర్శనాలు తగ్గించుకోవాలి

**- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**తిరుమల,జులై28( వెలుతురు):**
సామాన్య భక్తుల సౌలభ్యం కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు– చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటు–ంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటు–ందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ భాద్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ– ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి దారణ హత్య

**- ప్రేమ వ్యవహారమే కారణం**



**చెన్నై,జులై28( వెలుతురు):**
తమిళనాడులో 27 ఏళ్ల దళిత యువకుడిని దారుణంగా హత్య చేశారు. తూత్తుకుడికి చెందిన కవిన్ తిరునెల్వేలిలోని ఓ ప్రైవేటు– ఆస్పత్రి సమీపంలో హత్యకు గురయ్యాడు. కవిన్ ఒక ఐటీ– సంస్థలో పని చేస్తున్నాడు. అతడు కెటిసి నగర్‌లోని ఒక ప్రైవేటు– ఆస్పత్రిలో పని చేస్తున్న తన మాజీ స్కూల్ విధ్యార్థిని రిలేషన్‌లో ఉన్నట్లు– సమాచారం. అయితే వీరిద్దరి వివాహానికి అమ్మాయి కుటు–ంబసభ్యులు అంగీకరించలేదు. కానీ, కవిన్ మాత్రం ఆ అమ్మాయినే పెళ్లి చేసుకువాలని పట్టు–దలతో ఉండేవాడు. దీంతో ఆదివారం ఆమెను కలిసేందుకు ఆమె పని చేస్తున్న ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఉన్న అమ్మాయి సోదరుడు సుర్జీత్.. కవిన్‌ని అడ్డుకున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. కోపం భరించలేకపోయిన సుర్జీత్.. ఆస్పత్రికి 200 మీటర్ల దూరంలో కవిన్‌ను కొడవలితో నరికి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత పాలయంకొ–ట్ట÷టె పోలీసు స్టేషన్‌కి వెళ్లి సుర్జీత్ లొంగిపోయాడు. అయితే తమకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తీసుకోమని కెవిన్ కుటు–ంబసభ్యులు ఆందోళన చేశారు. సుర్జీత్‌తో పాటు– పోలీస్ శాఖలో పని చేస్తున్న అతడి తండ్రి శరవణన్, తల్లి కృష్ణకుమారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు

**- కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపిన మంత్రి**

**- కైకలూరులో ఇళ్ల నిర్మాణపై మంత్రుల సమీక్ష**



**ఏలూరు,జులై28( వెలుతురు):**
రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు నిర్మించాల న్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేశారు.కైకలూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణ సమస్యలపై స్థానిక సివిఎన్ఆర్ గార్డెన్స్ సమీక్ష నిర్వహించారు. కైకలూరు సియన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు,ఇతర సమస్యలపై రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా అధికారులతో సమీక్ష సమావేశం పాల్గొన్నారు.నియోజక వర్గంలో మండలాలు వారీగా ఇళ్ల నిర్మాణాలు,ఇళ్ల స్థలపట్టాలు,ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కైకలూరు గ్రీన్ విలేజ్,కలిదిండి, మండవల్లి మండలాల్లోని లే అవుట్లలో సమస్యలపై సమీక్ష నిర్వహించారు.తొలుత కైకలూరు గ్రీన్ విలేజీని సందర్శించి అక్కడ అభివృద్ధికి నోచుకోక అస్తవ్యస్థంగా ఉన్న ప్రధాన రహదారులతోపాటు– అంతర్గత రహదారుల సమస్యను, తాగునీటి సమస్యను,విద్యుత్తు వంటి మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించానని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 15 లక్షలు 30 లక్షలు పక్కా గృహాలు నిర్మిస్తున్నామని ఆర్భాటపు ప్రచారాలు చేసి చివరకు లబ్దిదారులను నిండా ముంచేసిందని ఆరోపించారు. ఒక ప్రణాళిక లేకుండా ఒక విజన్ లేకుండా గృహనిర్మాణ పథకం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.ఫలితంగా లబ్దిదారులు తీవ్రంగా నష్ట పోయారని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో అర్హత కలిగిన మిగిలిన ప్రతి పేదవానికి అర్బన్లో 2 సెంట్లు–, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు– చొప్పున నివేశనా స్థలాలు మంజూరు చేసి రూ.2.50 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందని తెలిపారు. అదనంగా బీసీలకు,ఎస్సీలకు రూ 50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ 75 వేలు నుంచి రూ 1 లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారని తెలిపారు.స్వంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు రూ.1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. –కై–కలూరు గ్రీన్ విలేజ్లో అసంపూర్తిగా నిలిచి పోయిన ఇళ్లను త్వరితగతిన క్రొత్త కాంట్రాక్టరుతో నిర్మాణాలు పూర్తి చేస్తామని,అందుకు కావాల్సిన నిధులు సమకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ విలేజ్లో రోడ్లు,విద్యుత్తు,తాగునీరు వంటి ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి సారథి స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో గృహ నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగిందని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు కూడా ఖచ్చితంగా తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దమ్ము ఒక కూటమి నాయకులకే ఉందని స్పష్టం చేశారు.ఎందుకంటే సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు.అలాగే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అభివృద్ధి జరుగుతోందా లేదా అన్న విషయాలపై బాధ్యతాయుతంగా కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవటం గర్వకారణం అన్నారు.గత ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు తప్ప సంక్షేమం,అభివృద్ధి కానరాలేదన్నారు.అలాగే గత ప్రభుత్వంలో దోపిడీలకు, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షిస్తామని, సంక్షేమ పథకాల అమలుతోపాటు– అక్రమార్కులపై చర్యలు ఉంటాయని ఆమె ఉద్ఘాటించారు.

# ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**ఎరువుల దుకాణాలను ఆకస్మికి తనిఖీ చేసిన కలెక్టర్**

**విజయవాడ,జులై28( వెలుతురు):**
జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు– మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు– ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు–చేశామని తెలిపారు.రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు– అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు. ఇష్టమొచ్చినట్లు– రసాయన ఎరువులు ఉపయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15–20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థంతో పాటు– సగానికి సగం ఆదా జరుగు తుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు– తెలిపారు. జిల్లాలో అగ్రి –టె–క్‌ను, అధికా ఆదాయాలు వచ్చే ఉద్యాన పంటలను కూడా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, అగ్రి ఏడీ శ్రీనివాస్, ఏవో విజయ్ కుమార్, తహసీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేస్తున్నాం

**- బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు**

**- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత**

**అమరావతి,జులై28( వెలుతురు):**
బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు– వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు– బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు– సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల పక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల పక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు– తెలిపారు.

# జూరల 12 గేట్లు ఎత్తివేత

**గద్వాల,జులై28( వెలుతురు):**
జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎ÷–లో 1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎ÷–లో 92,556 క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు– ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి ఐదు కేంద్రాలలో కొనసాగుతోంది.



https://epaper.velthuru.com

వెలుతురు

cinema





# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు

దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు

దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు



చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే




ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది.దఇప్పుడీ చిత్రం ఆగస్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది.17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.





# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షఏ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ




చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

- ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్
- విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు
- వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



**అమరావతి,జూలై28( వెలుతురు):**
ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ–సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం స్మృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు–బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

# సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన

- బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం



**అమరావతి,జూలై28( వెలుతురు):**
సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ– ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు– సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు– చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ – ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు–.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్–ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు– తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు–.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు– ధరల్లో ఉండేలా చూడడంతో పాటు–.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ– మార్చడం ఆకట్టు–కుందని చంద్రబాబు అన్నారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ–, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీ–లో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.

# స్వప్రయతోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్
- బిఆర్‌ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

**హైదరాబాద్, జూలై28( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు– వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై



ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ–సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ప్రియురాలి స్కూటీకి జీపీఎస్

- తేజేశ్వర్ హత్య కేసులో కొత్త విషయం

**గద్వాల జూలై28 ( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ప్రవేట్ సర్వేయర్ తేజేశ్వర్ మర్డర్ విషయంలో కొత్త కొత్త విషయాలు బయట పడుతున్నాయి.. తేజేశ్వర్ భార్య ఐశ్వర్య పై అనుమానంతో ప్రియుడు తిరుమల రావు స్కూటికి జిపిఎస్ సిస్టం ని అమర్చాడు. తేజేశ్వర్ హత్య విషయంలో ఏ వన్ ఏ టు నిందితులుగా ఉన్న ప్రియుడు భార్యలను కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్న తరుణంలో కొత్త ట్విస్టులు బయటపడుతున్నాయి. మర్డర్ కేసులో ప్రధాన నిందితుడు తిరుమల్ రావు ఐశ్వర్యపై అనుమానంతో స్కూటీలో జిపిఎస్ ట్రాకర్ పెట్టినట్లు తెలిసింది. ప్రియురాలు ఐశ్వర్య తనతో పాటు మరికొందరితో తిరుగుతుందని అనుమానంతో ఎక్కడ ఎక్కడ తిరుగుతుంది ఏం చేస్తుందని తెలుసుకునేందుకు, ఆమెకు తెలియకుండా ఆమె స్కూటీలో జిపిఎస్ ట్రాకర్ను పెట్టి నిత్యం తెలుసుకునే వాడని తెలిసింది. పోలీసులు కారు, స్కూటీని స్వాధీనం చేసుకొని నిందితులను ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. తరువాత అనంతరం సోమవారం మధ్యాహ్నం వరకు కస్టడికి తీసుకొన్న సమయం అయిపోతుండటం వారిని తిరిగి జైల్ కు పంపడం జరగుతుందని పోలీసులు తెలిపారు....



## నిండుకుండలా సాగర్ జలాశయం



**నల్గొండ,జూలై28( వెలుతురు):**
ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు– ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు– తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ–ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ–ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ–ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## షటిల్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు



**హైదరాబాద్,జూలై28( వెలుతురు):**
షటిల్ ఆడుతుండగా నాగోల్ లో గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఖమ్మం జిల్లాలో తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ నాగోల్ నివసిస్తున్నాడు. నాగోల్ లోని ఇండోర్ స్టేడియంలో రాకేష్ షటిల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. రాకేష్ ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని వెల్లడించారు. గుండెపోటు–తోనే మృతి చెందినట్లు– వైద్యులు ప్రకటించారు.

## విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు




**అమరావతి,జూలై28( వెలుతురు):**
విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ –టె–ండర్లను ఆహ్వానించింది. ఫేజ్–1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్–1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్–2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్–1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷–లఫైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

## బాటసింగారం వద్ద భారీగా గంజాయి పట్టివేత

**రంగారెడ్డి,జూలై28( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం ఈగల్ టీ–మ్, రాచకొండ పోలీసులు తనిఖీలు చేపట్టి.. 935 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు– చెప్పారు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని 455 ప్యాకెట్లుగా చేసి పండ్ల ట్రేలల్లో ఉంచి డీసీఎంలో తరలిస్తున్నట్లు– వెల్లడించారు. ముగ్గురు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు– చెప్పారు.

## 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

- వ్యవసాయమంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం,జూలై28( వెలుతురు):**



ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు–ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు–ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు– దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com